క్లుప్తంగా

గురుకుల పాఠశాల తనిఖీ



కాజీపేట అర్బన్: కాజీపేట మండలం కడిపికొండలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలను హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. మెనూ, విద్యపై ఆరా తీశారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి



కాజీపేట: ఉగాది, రంజాన్, శ్రీరామ నవమి వేడుకలను కుల, మతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో ప్రజలు జరుపుకోవాలని ఏసీపీ తిరుమల్ సూచించారు. కాజీపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు శివకృష్ణ, లవన్ కుమార్, తేలు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

పత్తి ఉత్పత్తి, నాణ్యత ప్రమాణాల పెంపుపై జూమ్ మీటింగ్

వరంగల్: దేశంలో పత్తి ఉత్పత్తి, నాణ్యత ప్రమాణాల పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అందుకోసం మినీ మిషన్ -2ను ప్రకటించి బడ్జెట్‌లో రూ.750 కోట్లు కేటాయించింది. దేశవ్యాప్తంగా పత్తి ఉత్పత్తి, నాణ్యత పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు నేషనల్ టెక్స్‌టైల్స్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నేతృత్వంలో బుధవారం ఆన్‌లైన్‌లో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జూమ్ మీటింగ్‌లో తెలంగాణ కాటన్ మిల్లర్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పేల్చివేతలో కాంట్రాక్టర్‌పై కేసు

వరంగల్: అనుమతులు లేకుండా బహిరంగ ప్రదేశంలో కంప్రెసర్ల సహాయంతో జిలిటిన్ స్టిక్స్‌తో పేల్చివేతలకు పాల్పడిన కేవీఎస్ కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ కె.వెంకట నర్సింహారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎంఏ.షుకుర్ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ పాత బస్టాండ్ కూల్చివేతలో భాగంగా తాత్కాలిక బస్టాండ్‌లో నిలిచిఉన్న బస్సుపై బండరాయి పడినట్లు ఫిర్యాదుతో రెండు కాంప్రెసర్ ట్రాక్టర్లు, 36 జిలిటిన్ స్టిక్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైలుకింద పడి వృద్ధుడి ఆత్మహత్య

ఖిలా వరంగల్: వృద్ధాప్యంతో మానసిక, శారీరక సమస్యలతో బాధపడుతూ మనస్తాపం చెందిన ఓ వృద్ధుడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ తెలిపారు. ఈమేరకు వరంగల్ ఎస్ఆర్ఆర్‌తోటకు చెందిన కందగట్ల సుదర్శన్ (73) మృతదేహానికి పంచనామా చేసి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన వివరించారు.

పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

వరంగల్: ప్రభుత్వ అనుమతులు లేకుండా గుట్కా, పొగాకు ఉత్పత్తులను అక్రమంగా విక్రయించేందుకు మహబూబాబాద్ నుంచి వచ్చి బస్సు దిగిన సింగిరికొండ విజయలక్ష్మిని బుధవారం అదుపులోకి తీసుకుని ఆమె వద్ద ఉన్న రూ.53వేల విలువైన గుట్కా, పొగాకు ఉత్పత్తులను టాస్క్‌ఫోర్స్ బృందం స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు నిందితురాలిని అరెస్టు చేసి తదుపరి చర్యల నిమిత్తం ఇంతేజార్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎల్.పవన్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

మడికొండ: 46వ డివిజన్ రాంపూర్ గ్రామానికి చెందిన మునిగాల డానియల్ అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షుడు వస్కుల శ్రీనివాస్ బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, ప్రభాకర్, కుమార్, భిక్షపతి, సుగుణాకర్, ఏసోబు, కృష్ణ, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

ఖిలా వరంగల్: వరంగల్ తూర్పుకోటలో కాకతీయ రుద్రమాంబ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు బైరబోయిన సరోజన యాదవ్ ఆధ్వర్యంలో మహిళలకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ హాజరై చీరలు అందజేశారు. కార్యక్రమంలో బస్వరాజు లక్ష్మి, తోట చంద్రకళ, అరుణ, చంద్రకళ, హేమలత, వెంకటలక్ష్మి, జ్యోతి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌లో సన్నబియ్యం

ఉగాది నుంచి పంపిణీకి సన్నాహాలు

- షాపులకు చేరుకుంటున్న బియ్యం
- లబ్ధిదారుల్లో వెల్లివిరుస్తున్న ఆనందం

ఖిలా వరంగల్: 'ఉగాది పండుగ నుంచి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తాం.. లబ్ధిదారులందరికీ అందేలా చేస్తాం' అంటూ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో అటు లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తుండగా దుకాణాల్లో పేరుకుపోయిన దొడ్డు బియ్యం నిల్వలపై డీలర్లలో ఆందోళన నెలకొంది. పంపిణీలో ఈనెల ఆలస్యం కావడంతో మెజార్టీ షాపుల్లో దొడ్డు బియ్యం నిల్వలు భారీగా పేరుకుపోయాయి. ఫలితంగా మిగులు బియ్యం వెనక్కి తీసుకోకుండానే ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి చర్యలు తీసుకోనుండడం వల్ల డీలర్లను కలవరపెడుతోంది. ప్రతీ నెల ఒకటో తేదీ నుంచి 15 వరకు డీలర్లు బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా.. బియ్యం కోటా కేటాయింపులో ఆలస్యం కారణంగా ఈ తేదీల్లో తరచుగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి.

ఎంఎల్ఎస్ గోదాం ఇన్‌చార్జ్‌లకు ఆదేశాలు..

రేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉగాది పండగ కానుకగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి సన్న బియ్యం పంపిణీ చేయడానికి సిద్ధమైంది. జిల్లాలోని 13 మండలాల్లో 507 రేషన్‌దుకాణాలు ఉన్నాయి. ఉన్నతాధికారుల నుంచి ఎంఎల్ఎస్ గోదాం ఇన్‌చార్జ్‌లకు ఆదేశాలు జారీ అయినట్లు తెలిసింది. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు బియ్యం చేరుకుంటున్నాయి. కాగా, సన్న బియ్యం నాణ్యతపై లబ్ధిదారులు చర్చించుకుంటున్నారు. సాధారణంగా ఒకే రకమైన బియ్యాన్ని ప్రజలు మార్కెట్‌లో కొనుగోలు చేస్తారు. కానీ, ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో అన్ని రకాల సన్నధాన్యాన్ని సేకరించింది. వాటిలో కొంత నాణ్యత తక్కువగానే ఉంటుందని లబ్ధిదారులు పేర్కొనడం గమనార్హం.



సన్నబియ్యం తీసుకెళ్లేందుకు వరంగల్ ఏనుమాముల ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంకు వచ్చిన రేషన్‌డీలర్లు



రేషన్ షాపులో బియ్యం తీసుకుంటున్న లబ్ధిదారులు (ఫైల్)

వరంగల్ జిల్లా సమాచారం	
మండలాలు	13
రేషన్ దుకాణాలు	507
రేషన్‌కార్డులు	2,66,662
పంపిణీ చేసే బియ్యం	47,24,934 మెట్రిక్ టన్నులు

రెండుమూడు నెలలుగా బియ్యం పంపిణీ ఆలస్యం

రేషన్‌దుకాణాల్లో ప్రతి నెల ఒకటి నుంచి 15వ తేదీలోపు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తారు. ఏదైనా కారణంతో సరఫరాలో ఆలస్యమైతే ఆ గడువు పెరుగుతుంది. కానీ, రెండుమూడు నెలలుగా ప్రభుత్వం నుంచే బియ్యం సరఫరా ఆలస్యమవుతోంది. దీంతో పంపిణీలోనూ జాప్యం అవుతోంది. ఈనె 20 వరకు బియ్యం సరఫరా చేయగా.. అదేరీతిలో ఆలస్యం కావడం పరిస్థితికి అద్దం పడుతోంది. కాగా, ఎంఎల్ఎస్ కేంద్రాల్లో బియ్యం నిల్వలు లేకపోవడంతోనే ఇలా జరుగుతోందని తెలుస్తోంది. దొడ్డుబియ్యం నిల్వలు వీలైనంత వరకు ఖాళీ చేసి, సన్నబియ్యం మాత్రమే పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండడంతో ఇలా ఆలస్యమవుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సన్నబియ్యానికి ఎదురు చూస్తున్నాం

ఇంతకాలం రేషన్ దుకాణాల్లో సరఫరా చేసిన దొడ్డు బియ్యం తినలేక ఇబ్బందులు పడ్డాం. రేషన్ షాపుల ద్వారా ఉగాదికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. సన్నబియ్యం రాక కోసం కుటుంబ సమేతంగా ఎదురు చూస్తున్నాం.

- బొడ్డు ఉష, కాశిబుగ్గ, వరంగల్



సన్నాహాలు చేస్తున్నాం..

ప్రభుత్వ ప్రకటనతో ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణీకి సన్నాహాలు చేస్తున్నాం. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎంఎల్ఎస్ పాయింట్లకు (గోదాముల్లో) పూర్తి స్థాయిలో సన్న బియ్యం నిల్వలు చేరుకుంటున్నాయి. ఏప్రిల్ 1 నుంచి జిల్లా వ్యాప్తంగా దొడ్డు బియ్యం స్థానంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే రేషన్ షాపులకు సన్నబియ్యం చేరవేసే పనిలో ఉన్నాం.

- సంధ్యారాణి, మేనేజర్ వరంగల్ జిల్లా పౌరసరఫరాల శాఖ

మత్తు నియంత్రణకు పటిష్ట చర్యలు

- డీఆర్ఓ వైవీ గణేశ్, డీసీపీ షేక్ సలీమా

హన్మకొండ అర్బన్: జిల్లాలో మత్తు పదార్థాలు, గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వైవీ.గణేశ్, సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా అన్నారు. గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై బుధవారం కలెక్టరేట్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలో గంజాయి కేసులతో పాటు గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం డీఆర్ఓ వైవీ గణేశ్, డీసీపీ షేక్ సలీమా మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే, వినియోగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా హాళ్లలో కూడా మత్తు పదార్థాల నియంత్రణకు స్లైడ్స్ వేసేలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలు వినియోగిస్తే కలిగే అనర్థాలపై ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డీఎంహెచ్ఓ అప్పయ్య, పరకాల ఆర్డీఓ నారాయణ, ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, తిరుమల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్ఓ వైవీ.గణేశ్

వరంగల్ డీఆర్డీఓకు మంత్రి సీతక్క అభినందనలు



అవార్డు అందుకుంటున్న అధికారులు

వరంగల్: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తిచేసి వరంగల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన డీఆర్‌డీఓ కౌసల్యాదేవిని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన స్త్రీనిధి రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశంలో మంత్రి సీతక్క జిల్లాల అధికారులు, ప్రతినిధులకు ప్రతిభాపురస్కారాలను అందజేశారు. ఈసందర్భంగా స్త్రీనిధి రుణాల పంపిణీ, అప్పు తిరిగి చెల్లింపులో రాష్ట్రంలోనే నంబర్‌వన్‌గా జిల్లాను నిలిపిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీఓ కౌసల్యాదేవితోపాటు సెర్ప్, స్త్రీనిధి సిబ్బందిని అభినందించారు.

స్మార్ట్‌సిటీ పనులు త్వరగా పూర్తి చేయండి

- రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్

వరంగల్ అర్బన్: స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ సచివాలయంలో వరంగల్ స్మార్ట్‌సిటీ బోర్డు సమావేశం జరిగింది. పురపాలక శాఖ కమిషనర్, డైరెక్టర్ శ్రీదేవి, మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య, ఈఎన్‌సీ భాస్కర్‌రెడ్డి, డీటీసీపీ దేవేందర్ రెడ్డి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే. ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రతిపాదిత పనులపై ఆరా తీశారు. ఏజెన్సీల వెంట పడి పనులు పూర్తి చేసేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. మరో వారం రోజుల్లో స్మార్ట్‌సిటీ బోర్డు సమావేశం ఏర్పాటు చేసి సవివరంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 31తో ముగియనున్న స్మార్ట్ సిటీ పథకంపై కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ ఉన్నతధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు అందలేదన్నారు. ఈలోగా.. పనులు పూర్తి కోసం టాస్క్‌లా పని చేయాలని సూచనలు చేశారు.

పార్థివదేహాల అప్పగింతకు అంగీకారం



సర్టిఫికెట్లను అందుకుంటున్న ప్రతినిధులు

ఎంజీఎం: ఉమ్మడి వరంగల్‌లోని విశ్రాంత ఉద్యోగులు, గృహిణులు, యువత, మహిళలు, ఇతర వృత్తులకు చెందిన 74 మంది సమాజ హితం కోరి తమ మరణాంతరం పార్థివదేహాలను వైద్య విద్య నిమిత్తం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలకు దానం చేస్తామని హామీ ఇచ్చారు. ఈమేరకు వారు అందజేసిన విల్ ఫారమ్స్ (అంగీకార పత్రాల)ను తెలంగాణ నేత్ర, అవయవ శరీర, దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకుమార్‌రెడ్డికి బుధవారం అందజేశారు. అనంతరం ఆయన నుంచి బాడీ డొనేషన్ విల్ సర్టిఫికెట్లను అసోసియేషన్ ప్రతినిధులు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాంకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఒక పార్థివ దేహం వందల మంది వైద్యులకు వైద్య పాఠం చెబుతుందని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు కె.మల్లారెడ్డి, పి.వేణు, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, సహాయ ఉపాధ్యక్షురాలు పద్మ, అనాటమీ సిబ్బంది ప్రేమ్‌కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక



కాజీపేట అర్బన్: పోస్టల్ ఎంప్లాయీస్ గ్రామీణ డాక్ కర్మచారి యూనియన్ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వొడపల్లి అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ధరావత్ రవి, నర్సయ్య, కార్యదర్శిగా మనోజ్, కోశాధికారిగా ఎండీ.ఫారూక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం హనుమకొండ డివిజన్ సూపరింటెండెంట్ హనుమంతును నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.

పారిశ్రామిక రంగాల్లో స్థిరపడాలి

మామునూరు: యువతే రాబోయే కాలనికి శక్తి కేంద్రమని, దేశాభివృద్ధి మార్పు యువతతోనే సాధ్యమని, ఈ క్రమంలో పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించాలని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ హైదరాబాద్ గరేత్ వైన్నా ఓవెన్, లోక్ సత్తా వ్యవస్థాపకుడు, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ, భారత ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ డాక్టర్ శ్రీరామనాన్ రామనాథన్ అన్నారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో సంవిన్, విభ సంయుక్త ఆధ్వర్యంలో ఇ - సమ్మిట్ 6.0 కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ యువత, మహిళలను వ్యాపార వేత్తలుగా, స్వయం సంస్థ వ్యవస్థాపకులుగా మార్చేందుకు భారత ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జేఏ.చౌదరి, వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దేవేందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వాహినిదేవి, సీఈఓ సలీం జివాని, సంవిన్, సాయికిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



సమ్మిట్‌లో గరేత్ ఓవెన్, అధ్యాపకులు

నెట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు అభినందన

కేయూ క్యాంపస్: ఇటీవల యూజీసీ నిర్వహించిన నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (నెట్)లో కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ సైన్స్ ఇద్దరు విద్యార్థినులు కుసుమల్ల సాహిత్య, పల్లా మౌనిక ఉత్తీర్ణత సాధించారు. ఈమేరకు వారిని కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం, లైబ్రరీ సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ రాధికారాణి, తదితరులు బుధవారం అభినందించారు.

బీసీ రిజర్వేషన్ అమలుకు 'చలో ఢిల్లీ'

- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్

హన్మకొండ: బీసీ రిజర్వేషన్ల అమలు కోసం చేస్తున్న పోరాటం గల్లీలో ముగిసిందని, ఈ పోరాటం ఇక ఢిల్లీలో చేపట్టనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. ఈమేరకు హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో హలో బీసీ.. చలో ఢిల్లీ వాల్‌పోస్టర్లను బీసీ సంక్షేమ సంఘం నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 2న చేపట్టనున్న హలో బీసీ.. చలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బచ్చు ఆనందం, దాడి మల్లయ్య యాదవ్, కాసాగోని అశోక్, ఆరెగంటి నాగరాజు, పెరుమాండ్ల అనిల్, మారెపల్లి సమ్మయ్య, తంగళ్లపెల్లి రమేష్, పంజాల మధు, తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కమ్యూనికేషన్ స్కిల్స్‌తో ఉద్యోగ అవకాశాలు



మెడ్‌ప్లస్ సంస్థ ప్రతినిధిని సన్మానిస్తున్న మల్లేశం

ఖిలా వరంగల్: విద్యార్థులు చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, కళాశాల డైరెక్టర్ డాక్టర్ తాళ్ల వరుణ్ సూచించారు. ఈమేరకు వరంగల్ బైపాస్ రోడ్డు ఉర్సు గుట్ట సమీపంలోని తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో మెడ్ ప్లస్ సంస్థ ప్రతినిధులు ఆధ్వర్యంలో డాక్టర్ వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను బుధవారం నిర్వహించారు. 125 మంది విద్యార్థులకు గాను 55 మంది ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని వారు కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బేతి శ్రీనివాస్, డాక్టర్ పుష్పి, డాక్టర్ రమ్యకృష్ణ, డాక్టర్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే మా ధ్యేయం



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న కృష్ణారెడ్డి

నయీంనగర్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తరపున పోరాటం కొనసాగిస్తామని ఐజేయూ జాతీయ నాయకుడు దాసరి కృష్ణారెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా యూనియన్ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో పాటు మండల కేంద్రాల్లోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు సాధించేందుకు పోరాడుతామని పేర్కొన్నారు. రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, వేణుమాధవ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, బచ్చు పురుషోత్తం, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, వల్లాల బుచ్చిరెడ్డి, నయీం, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి



శిక్షణ పొందిన మహిళలను సన్మానిస్తున్న ప్రకాశ్ గౌడ్, డైరెక్టర్లు, సభ్యులు, అతిథులు

హన్మకొండ: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి జన శిక్షణ సంస్థాన్ కృషి చేస్తోందని జన శిక్షణ సంస్థాన్ చైర్మన్ ఆర్.ప్రకాశ్ గౌడ్ అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పారిశ్రామిక ఉత్పత్తి ఎగ్జిబిషన్‌ను ప్రకాశ్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జన శిక్షణ సంస్థాన్‌ను 2008లో ప్రారంభించి, 35 వేల మంది మహిళలకు వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ ఇచ్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దామని వివరించారు. విశిష్ట అతిథులుగా ఏపీపీసీ డైరెక్టర్ జనరల్ శ్రీనివాస్ రఘు, మినిస్ట్రీ డెవలప్‌మెంట్ అధికారి సతీష్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నవీన్, జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఖాజా మసియొద్దీన్, వరంగల్ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ నాయకుడు తుమ్మనపల్లి వీరన్న, ఐఎన్‌టీయూసీ నాయకురాలు తులసి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

కేయూ లైబ్రరీ మెంబర్ ఇన్‌చార్జ్‌గా రాధికారాణి బాధ్యతల స్వీకరణ



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని కేంద్ర గ్రంథాలయం మెంబర్ ఇన్‌చార్జ్‌గా లైబ్రరీ సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ రాధికారాణిని నియమిస్తూ కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటివరకు ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ సీజే.శ్రీలత.. మెంబర్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఈమేరకు రాధికారాణిని ఉద్యోగులు సన్మానించి అభినందించారు.

ఆర్టీసీ డిపో మేనేజర్ అర్పితకు సన్మానం

హన్మకొండ: ఆర్టీసీ వరంగల్ -1 డిపో మేనేజర్ పుప్పాల అర్పితను ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బుధవారం సన్మానించారు. అసోసియేషన్ జోనల్ నాయకులు తిరుపతి, బట్టు స్వామి, బరుపట్ల రాజు, డిపో అధ్యక్షుడు మొగిలి, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు భద్రయ్య, గ్యారేజ్ సెక్రటరీ కొమురయ్య, నాయకులు ఎమోజీ, ప్రభాకర్, కరుణాకర్, బాబు, అనిత, కవిరాజు, భిక్షపతి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

వరంగల్ చౌరస్తా: వరంగల్ గోవిందాద్రి కొండపై స్వయంభూగా వెలిసిన శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సతీ సమేతుడైన గోవిందరాజ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లను రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. ఏప్రిల్ 6 నుంచి 26వ తేదీ వరకు గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ, గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకుడు వరయోగుల శ్రీనివాసస్వామి, ఆలయ అర్చకులు వరయోగుల ప్రసాద్, మురళీకృష్ణ, సాయి, మనోజ్, లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి కల్యాణం

రామన్నపేట: నగరంలోని మట్టెవాడలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న పంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని బుధవారం ఉదయం లక్ష్మీ హయగ్రీవ ఇష్టి, సూర్య ప్రభ వాహనంపై పురవీధుల్లో విహరించిన అనంతరం కల్యాణం నిర్వహించినట్లు దేవాలయ అర్చకులు ఆరుట్ల వెంకట రామానుజచార్యులు, రామాచార్యులు, కృష్ణచార్యులు, శ్రీమాన్ తయ్యాల రాఘవాచార్యులు తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తరపున భద్రకాళి దేవస్థానం ఈఓ శేషుభారతి, ప్రధాన అర్చకులు శేషు.. స్వామివారికి పట్టు వస్త్రాలు, మంగళ సూత్రాలు, తలంబ్రాలు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి, ఆలయ ఈఓ మిట్టపల్లి భాస్కర్, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు ఇరుకుల్ల రమేష్, కొత్త వెంకటకృష్ణ, పబ్బ విశ్వప్రసాద్, తోట నవీన్‌కుమార్, బెజుగం రజినీకాంత్, పనేష్, దివ్వెల శ్రీనివాస్, నీల రాజన్న, నాగరాజు, సత్యనారాయణ, సర్వేశ్వర్‌రావు, ఎలగందుల రమేష్, పసునూరి శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

ఈద్గా మసీదులో ఇఫ్తార్ విందు

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్ రోడ్డు ఈద్గా మసీదులో తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రతినిధుల ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈద్గా అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్ మాట్లాడుతూ హిందు, ముస్లింల ఐకమత్యానికి రంజాన్ ప్రతీక అన్ని అన్నారు. కార్యక్రమంలో మీర్జా హసన్ బేక్, ఎండీ.దస్తగిరి, అంకుష్, ఇంతియాజ్ ఖాన్, సాదిక్ సలీం, సర్వర్ జాకీర్ హుస్సేన్, ఎస్‌కే.సాదిక్, మాషూక్, హైమద్ ఖాన్ పాల్గొన్నారు.

ముగిసిన క్రిసాలిస్ డే

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ రెడ్డికాలనీలోని ప్రోగ్రెస్ హైస్కూల్‌లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న క్రిసాలిస్ డే ఉత్సవాలు బుధవారం రాత్రి ముగిశాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులకు బోధిస్తున్న అధునాతన పద్ధతులను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. నర్సరీ నుంచి పదో తరగతి విద్యార్థులకు మూడు రోజులుగా దశలవారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఆశిష్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, ఉపాధ్యాయులు ప్రశాంతి, వాణిరెడ్డి, కవిత తదితరులు పాల్గొన్నారు.

విద్యావైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత

హసన్‌పర్తి: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయని మండల విద్యాశాఖ అధికారి రాజిరెడ్డి అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని నేతాజీ పాఠశాలలో బుధవారం ఓపెన్ హౌజ్ సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జ్ఞానేశ్వర్, కార్పొరేటర్ శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పిట్టల కుమారస్వామి, దేవస్థాన మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్వేతార్కుడికి ప్రత్యేక అభిషేకం

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో స్వామివారికి గులాలుతో బుధవారం ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేశ్వర్లు శర్మ, దేవులపల్లి సదానందం, శనిగరపు రాజ్‌మోహన్, ఆలయ మేనేజర్ రవి, పీఆర్వో మణిదీప్, దుర్గం సుధీర్, తేలు సారంగపాణి, బస్వ యాదగిరి పాల్గొన్నారు.